క్లుప్తంగా

సభ్యత్వం నమోదు చేసుకోవాలి



ఏపీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు పత్రాలను అందిస్తున్న నాయకులు

బొమ్మలసత్రం: నంద్యాల జిల్లాలో పనిచేసే జర్నలిస్టులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్‌లో సభ్యత్వం నమోదు చేసుకోవాలని సీనియర్ జర్నలిస్ట్ మాదాల శ్రీనివాసులు కోరారు. సోమవారం స్థానిక భగత్ సింగ్ కార్యాలయం వద్ద సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గ అధ్యక్షుడు కాకర్ల శివ, ప్రధాన కార్యదర్శి జగన్‌మోహన్, కోశాధికారి జాషువా, ఉపాధ్యక్షులు గిరిబాబు సాగర్, మస్తాన్, సుబ్బరాయుడు, సహాయ కార్యదర్శులు ఇక్బాల్, అబ్దుల్, పవన్, రాజు పాల్గొన్నారు.

లోక కల్యాణం కోసం హోమాలు



హోమాల్లో పాల్గొన్న భక్తులు

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో వెలసిన స్పటిక లింగేశ్వర ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం లోక కల్యాణం కోసం సామూహిక హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్పటిక లింగానికి మహాన్యాస పూర్వక ఏకరుద్రాభిషేకం, విశేష పూజలు చేపట్టి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం లోకకల్యాణం కోసం సామూహిక హోమాలు జరిపించి పూర్ణాహుతి గావించారు. నిర్వాహకులు యోగానంద స్వామి, గాంధీ, తిమ్మయ్య, అనిల్, రఘునాథరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నంద్యాల(న్యూటౌన్): ఆదర్శ భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక పట్టణంలోని వైఎస్సార్‌నగర్‌లో ఐఎఫ్‌టీయూ ఉపాధ్యక్షుడు ఎస్.మాలిసా అధ్యక్షతన సోమవారం జరిగింది. సమావేశానికి ఐఎఫ్‌టీయూ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్ హాజరై మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా షఫీవుల్లా, ఉపాధ్యక్షుడిగా చిన్నమౌలాలి, కార్యదర్శిగా ఇర్ఫాన్, సహాయ కార్యదర్శిగా అజీజ్, పెద్దమౌలాలి, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. మహమ్మద్ మున్నా, రహిమాన్, ఇంతియాజ్ పాల్గొన్నారు.

నివాళి

చాగలమర్రి: స్థానిక చిన్నమకానం వీధికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు ముల్లా హుసేన్ మియ్య (84) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి గ్రామానికి చెరుకొని మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. స్థానిక నాయకులు ఉన్నారు.

వలంటీర్ల త్యాగం వెలకట్టలేనిది

దొర్నిపాడు: కరోనా సమయంలో వలంటీర్ల ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు సేవ చేశారని, వారి త్యాగం వెలకట్టలేనిదని, అలాంటి వారిని కించపరిచేలాశ్రీకాళహస్తి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ మాట్లాడటం చౌకబారుతనమన్నారు. సోమవారం స్థానిక ఫంక్షన్ హాల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. వలంటీర్లను టెర్రరిస్టులు, స్లీపర్ సెల్స్‌తో పోల్చడం దుర్మార్గమన్నారు. పేదలకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అందజేయడంలో వారి సేవలు అద్భుతమన్నారు. ఇలాంటి వారు సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకున్నారని ప్రశ్నించారు. సేవలను అభినందించాల్సింది పోయి కించపరిచేలా మాట్లాడటం సరికాదన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు టీడీపీకి మరోసారి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

వేడుకగా అయ్యప్పస్వామి జయంతి



పూజలందుకుంటున్న అయ్యప్పస్వామి

నంద్యాల(వ్యవసాయం): స్థానిక గుడిపాటిగడ్డలో వెలసిన అయ్యప్పస్వామి దేవస్థానంలో స్వామి వారి జయంతిని పురస్కరించుకొని సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలు, స్నపన తిరుమంజనసేవ అనంతరం ప్రత్యేక అలంకరించి మహామంగళ హారతులు పట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. శరణం శబరిగిరీషా మిత్ర బృందం ఆధ్వర్యంలో 500 మంది భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. అర్చకులు గోపిస్వామి, గురుస్వామి లక్ష్మయ్య, శ్రీఅయ్యప్ప సేవా సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.



తుది దశకు చేరుకున్న ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాల గదుల నిర్మాణాలు



బీసీ కాలనీలో వేసిన సిమెంట్ రోడ్డు



ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన వంతెన

అభివృద్ధి పథంలో యర్రగుంట్ల

- రూ. 1.02 కోట్లతో రోడ్ల నిర్మాణం
- నాడు–నేడు కింద రూ.1.26 కోట్లతో ప్రభుత్వ బడులకు జవసత్వాలు
- రూ.1.02 కోట్లతో ప్రాథమిక వైద్యశాలకు కొత్త రూపు



యర్రగుంట్లలో ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం

శిరివెళ్ల: యర్రగుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ, మజరా గ్రామం పూలతోట కొట్టాల గ్రామం అభివృద్ధి పథంలో పరుగులు తీస్తున్నాయి. గ్రామ పంచాయతీ, నియోజకవర్గ, గడప గడపకు మన ప్రభుత్వం, మండల పరిషత్, ఉపాధి పథకం నిధులతో పలు అభివృద్ధి పనులు జరిగాయి. ఇన్నేళ్లుగా సంక్షేమ పథకాలు, అభివృద్ధికి నోచుకోకపోయిన పల్లెల్లో ఐదేళ్లలోనే అన్నింటిలోనూ ప్రగతి సాధించడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



అభివృద్ధి ఇలా..

➡ బీసీ, ఓసీ, ఎస్సీ కాలనీలలోని పలు వార్డులలో రూ. 1.02 కోట్లతో సిమెంట్ రోడ్లు, గ్రావెల్ రోడ్లు వేశారు.

➡ శిరివెళ్ల, ఆళ్లగడ్డ, రుద్రవరం మండలాలోని పలు గ్రామాలకు వైద్య సేవలందించే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యవైద్య కేంద్రం రూ.1.02 కోట్లతో రూపు రేఖలు మారాయి. ప్రహరీ నిర్మించారు. వైద్యశాలలో ప్రజలకు అవసరమైన వసతులు కల్పించడమే కాకుండా ఆధునిక, వైద్య పరికరాలు మంజూరయ్యాయి.

➡ రైతు సంక్షేమం కోసం రైతు భరోసా కేంద్రం గోడౌన్ నిర్మాణం జోరుగా సాగుతోంది.

➡ 2019లో కురిసిన భారీ వర్షాలకు యర్రగుంట్ల, ఎస్సీ కాలనీ మధ్య ఉన్న అతి పురాతన బ్రిడ్జి కూలిపోయింది. దీంతో రాక పోకలు స్తంభించాయి. కూలిన వంతెనను ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి వినతి మేరకు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి వచ్చి వంతెనను పరిశీలించారు. వెంటనే ప్రభుత్వం రూ.42 లక్షల వరద నిధులు మంజూరు చేసింది. దీంతో వంతెన నిర్మాణం పూర్తయింది.

➡ యర్రగుంట్ల పంచాయతీ మజరా గ్రామం పూలతోట కొట్టాలకు 10 ఏళ్ల నుంచి సరైన రోడ్డు మార్గం లేదు. గ్రామస్తులు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక రూ.12 లక్షలతో గ్రావెల్ రోడ్డు వేయడంతో వారి కష్టాలు తొలగాయి.

➡ గ్రామంలో ముస్లింల జనాభా అధికంగా ఉంది. వారి కోసం ఉర్దూ ప్రాథమిక పాఠశాల ఉన్నప్పటికీ 5 తరగతులకు రెండు గదులు మాత్రమే ఉండేవి. ఇటీవల పాఠశాలను ప్రాథమికోన్నత పాఠశాల స్థాయికి పెంచి రూ.45 లక్షలతో మరో నాలుగు అదనపు గదుల నిర్మాణాలు చేపట్టారు. ప్రస్తుతం 80 శాతం పనులు పూర్తవగా, మిగిలినవి వేగంగా జరుగుతున్నాయి. జూన్ నాటికి గదులు అందుబాటులోకి వస్తాయని అధికారులు చెబుతున్నారు.

➡ మన బడి నాడు–నేడు కింద జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రధాన ప్రాథమిక పాఠశాల, స్పెషల్ ప్రాథమిక పాఠశాలలు రూపు రేఖలు మారిపోయాయి. అదనపు తరగతి గదుల నిర్మాణాలు, విద్యార్థులకు బెంచీలు, మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశారు.

➡ రూ. 92 లక్షలతో యర్రగుంట్ల జీటీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ నిర్మించారు.

ఇంతటి సంక్షేమాభివృద్ధిని చూడలేదు



మా గ్రామ పంచాయతీలో జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకరరెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సహకారంతో వైఎస్సార్ ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయి. వార్డులలో రూ.1.02 కోట్లతో సిమెంట్ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, పంచాయతీ మజరా గ్రామం పూల తోట కొట్టాలకు రూ.12 లక్షలతో గ్రావెల్ రోడ్డు, ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశాం. పైప్‌లైన్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశాం. అర్హులందరికీ పథకాలు అందజేసేందుకు కృషి చేశాం. జగనన్న పాలనలో పేదలకు మేలు జరిగింది. ప్రతి ఇంటికీ రెండు నుంచి నాలుగు సంక్షేమ పథకాలు వర్తించాయి. పంచాయతీ ఏర్పడిన నాటి నుంచి నేటికి ఇంత సంక్షేమం, అభివృద్ధి చూడలేదు.

– అయ్యలూరి సుభహాన్, సర్పంచు

ఇంటింటా సంక్షేమం..

➡ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో గ్రామంలోని 85 శాతం ఇళ్లకు నవరత్నాలు అందాయి.

➡ జగనన్న కాలనీలలో 315 మందికి ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు మంజూరయ్యాయి. వారికి ఇళ్ల నిర్మాణాలకు రూ.2.75 కోట్ల బిల్లులు ప్రభుత్వం చెల్లించింది.

➡ అమ్మఒడి కింద 980 మందికి రూ.4.55 కోట్లు అందజేసింది.

➡ విద్యా దీవెన 643 మందికి రూ.1.62 కోట్లు, విద్యా వసతి కింద 519 మందికి రూ.92 లక్షలు వారి ఖాతాల్లో జమయ్యాయి.

➡ రైతు భరోసా పథకం 1,445 మంది రైతులకు రూ. 6.67 కోట్లు అందజేసి ఆదుకుంది.

➡ 954 మందికి చేయూత కింద రూ.2.19 కోట్లు..

➡ 1,452 మందికి ఆసరా కింద రూ.3.87 కోట్లు..

➡ డ్వాక్రా సంఘాలకు సున్నా వడ్డీ కింద 2,145 మందికి రూ.86 లక్షలు..

➡ 512 మందికి ఆరోగ్యశ్రీ కింద రూ.2.17 కోట్లు..

➡ 186 మందికి చేదోడు కింద రూ. 40.40 లక్షలు వారి ఖాతాలో నేరుగా జమయయ్యాయి.

➡ ఐదేళ్లలో డీబీటీ, నాన్ డీబీటీ కింద మొత్తం రూ.44.18 కోట్ల గ్రామంలోని లబ్ధిదారులకు అందాయి.

విద్యార్థులకు కాస్మోటిక్ కిట్ల పంపిణీ

నంద్యాల(వ్యవసాయం): లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సంఘమిత్ర ఆవాస గృహంలో విద్యార్థులకు కాస్మోటిక్, పరీక్షల కిట్లు పంపిణీ చేశారు. క్లబ్ సభ్యుడు సేగు నందకిశోర్ మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. సభ్యులు నాగరాజు, గెలివి సహదేవుడు, ఆంజనేయగుప్త, మహేశ్వరరెడ్డి, శ్రీనివాసరావు, రమణయ్య, గంగాధర్ పాల్గొన్నారు.



మామిడి పండ్లను విక్రయిస్తున్న దృశ్యం

మార్కెట్‌లో ఫలరాజం

నంద్యాల(న్యూటౌన్): ఈ ఏడాది మామిడి సీజన్ ప్రారంభమైంది. పట్టణంలో సోమవారం క్రయ విక్రయాలు మొదలయ్యాయి. ముత్యాలపాడు గ్రామానికి చెందిన రైతు పూజా కార్యక్రమాలు నిర్వహించి లావాదేవీలకు శ్రీకారం చుట్టారు. బంగినపల్లి మామిడి కాయలను మహారాష్ట్రకు ఎగుమతి చేశారు. టన్ను ధర రూ.70వేలు ఖరారైందని వ్యాపారులు తెలిపారు. నంద్యాల జిల్లాలోని ఎంబాయి, రుద్రవరం, సంకలాపురం, ముత్యాలపాడు, బనగానపల్లె మార్కెట్ల నుంచి మామిడి పండ్లు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతాయి. సుమారు మూడు నెలల పాటు వ్యాపార లావాదేవీలు కొనసాగుతాయి. కాగా.. వాతావరణంలో మార్పుల కారణంగా ఈ ఏడాది దిగుబడులు తగ్గాయని వ్యాపారులు శ్రీనివాసరావు, మహబూబ్‌బాషా, ప్రసాద్ తెలిపారు. 30 నుంచి 40శాతం మాత్రమే దిగుబడులు ఉన్నాయని చెప్పారు. ఇప్పటికీ మంచు కురుస్తున్న నేపథ్యంలో మామిడి కాయల్లో మంగు ప్రభావం ఉందన్నారు.



ఆటోలో మామిడి కాయలను విక్రయిస్తున్న రైతు



ఎగువ అహోబిలంలో ఉత్సవ మూర్తులకు తిరుమంజనం



రథోత్సవ దృశ్యం



తీర్థవారి చక్రస్నానం సేవలో ఉత్సవమూర్తులు

అహోబిల క్షేత్రం.. భక్తజన సంద్రం

ఆళ్లగడ్డ: భక్తజన వరదుడు శ్రీ అహోబిల లక్ష్మీ నారసింహ స్వామి వారి కృపాకటాక్షాల కోసం వేలాది మంది భక్తులు సోమవారం అహోబిలం తరలివచ్చారు. బ్రహ్మోత్సవ వేడుకలు ముగింపు దశకు చేరుకోవడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో నవనారసింహ క్షేత్రాలు కిక్కిరిసిపోయియి.



దిగువలో తిరుమంజనంలో కొలువైన ఉత్సవమూర్తులు

రమణీయం... రథోత్సవం

బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన ప్రహ్లాదవరద స్వామి రథోత్సవం రమణీయంగా సాగింది. భక్తుల గోవింద నామస్మరణ..వేద పండితుల మంత్రోచ్చారణలు.. డప్పుల వాయిద్యాలు, చెక్కభజనలు, కోలాటాల మధ్య వైభవంగా సాగింది. అహోబిలం మఠం పీఠాధిపతి శ్రీ రంగరాజ యతీంద్రమాహా దేశికన్ శాస్త్రోక్తంగా రథాంగ పూజలు నిర్వహించగా రథోత్సవంలో పాల్గొన్న జలవనరుల శాఖ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సంప్రదాయంలో భాగంగా కొబ్బరికాయ కొట్టి ఉత్సవాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే రథం తాడు లాగి రథోత్సవాన్ని ప్రారంభించారు.



రథోత్సవంలో పాల్గొన్న పీఠాధిపతి, గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి

ఎగువలో వైభవంగా ద్వాదశ పుష్పయాగం

ఎగువ అహోబిలంలో బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన సోమవారం ఉదయం ఉత్సవమూర్తులకు ఉత్సవం, తీర్థవారి చక్రస్నానం, సాయంత్రం ద్వాదశారాధనం, పుష్పయాగం వైభవంగా నిర్వహించారు. అర్ధరాత్రి అనంతరం గరుడోత్సవం జరపించి శాస్త్రోక్తంగా ధ్వజావరోహణం చేశారు.

బస్సు యాత్రను విజయవంతం చేద్దాం

దొర్నిపాడు: ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం పేరుతో చేపట్టనున్న బస్సు యాత్ర ఈనెల 27వ తేదీన ఆళ్లగడ్డ చేరుకుంటుందని, ఈ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈనెల 27న రాత్రి ఆళ్లగడ్డలో బస చేసి 28న శిరివెళ్ల మండలం గోవిందపల్లెలో రైతులతో ముఖాముఖిలో పాల్గొంటారన్నారు. అనంతరం నంద్యాలలో జరిగే బహిరంగసభకు తరలి రావాలని తెలిపారు. భూమా కిశోర్‌రెడ్డి, ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బత్తుల నాగేశ్వరరావు, సొసైటీ చైర్మన్ భూమా చెంచిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్లు మోహన్‌నాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు భూమా వీర భద్రారెడ్డి, శివరామిరెడ్డి శ్రీపతి ప్రసాద్, ప్రసాద్‌రెడ్డి, జాకీర్, డీలర్ పెద్దన్న, శాంతయ్య, వరప్రసాద్, లక్ష్మిరెడ్డి, శంకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శివారెడ్డి, గుర్రెడ్డి, బాషా, డీలర్ శివుడు, ప్రతాప్ రెడ్డి, కర్నాటి కృష్ణారెడ్డి, బాలసుబ్బయ్య, మహేష్, ఉశేని, దయ రమణారెడ్డి పాల్గొన్నారు. (24)



మాట్లాడుతున్న గంగుల బిజేంద్రారెడ్డి

ఉయ్యాలవాడ : ఈ నెల 28వ తేదీన నంద్యాలలో జరగనున్న మేమంతా సిద్ధం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి కోరారు. సోమవారం స్థానిక ఎంపీ స్వగృహంలో మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 27వ తేదీన ఇడుపులపాయలో ప్రారంభకానున్న బస్సుయాత్ర ఆళ్లగడ్డ మీదుగా నంద్యాల చేరుకుంటుందన్నారు. 28న నంద్యాల పట్టణంలో నిర్వహించే బహిరంగ సభలో జగనన్న పాల్గొంటారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు భూమా కిశోర్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి

శిరివెళ్ల: ఈ నెల 27,28 తేదీల్లో నియోజకవర్గంలో జరగనున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేద్దామని జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకరరెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి కోరారు. సోమవారం ఎరుగుడిదిన్నెలో మేమంతా సిద్ధం కార్యక్రమంపై శిరివెళ్ల, ఉయ్యాలవాడ మండలాల కార్యకర్తల సమావేశం జరిగింది. సీనియర్ నాయకులు గంగుల మనోహర్‌రెడ్డి, విజయ సింహారెడ్డి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ గంధం రాఘువరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ దిల్షాద్‌బేగం, ఎంపీపీ నాయక్ వసీం, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బీ.అబ్దుల్ సలాం, మండల అధ్యక్షుడు ఇందూరి ప్రతాపరెడ్డి, కోశాధికారి వంకదార సుబ్బసత్యనారాయణశ్రేష్టి, వైస్ ఎంపీపీ చీమల అనూష, సర్పంచులు పెద్ది రమణయ్య, అయ్యలూరి సుభహాన్, రఘునాథరెడ్డి, జింకల నాగన్న, సాలమ్మ, దూదేకుల ఉశేనిబీ, మేర్వ చిన్న నరసింహారెడ్డి, ప్రసాదరెడ్డి, మందాల శివారెడ్డి, గాజ కృష్ణారెడ్డి, ఉప సర్పంచులు సత్తార్ ప్రతాపరెడ్డి, ఇంతియాజ్, నాయకులు ఉశేనిరెడ్డి, మయ్యన్న, సుబ్బరాయుడు, నాగభూషణరెడ్డి, రవి కుమార్, దండె ప్రతాపరెడ్డి, రామాంజనేయరెడ్డి, శంకరరెడ్డి, తిరుపతిరెడ్డి, రాజారెడ్డి, నరసింహారెడ్డి, రిటైర్డ్ ఏంఈఓ మహబూబ్‌బాషా, ఉల్లి సుబ్బరాయుడు, తిమ్మరాయుడు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

ఉయ్యాలవాడ : వర్షాభావ పరిస్థితులు, రోజురోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రతతో ఇప్పటికే కుందూనది, చేతి బోర్ల నుంచి నీటి సరఫరా నిలిచిపోయాయి. దీంతో వేసవి ముగిసే వరకు నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలపై సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో అధికారులు సమావేశం నిర్వహించారు. పెద్దయమ్మనూరు, మాయలూరు గ్రామాల్లో నీటి సమస్య తీవ్రంగా ఉందని ఆయా గ్రామాల కార్యదర్శులు నూర్‌బాషా, సురేష్‌బాబు అధికారుల దృష్టికి తెచ్చారు. ఇంజేడు, నర్సిపల్లె, అల్లూరు, కాకరవాడ, ఆర్.జంబులదిన్నె, ఉయ్యాలవాడ గ్రామాల్లో కుందూనదిలో నిలిచిన ఊట ద్వారా లభ్యమయ్యే నీటిని ఓవర్‌హెడ్ ట్యాంకులను నింపుతున్నామని కార్యదర్శులు వెల్లడించారు. మరో పది రోజులు గడిస్తే కుందూనదిలో ఊట నీరు కూడా లభ్యమయ్యే పరిస్థితి లేదన్నారు. నీటి ఇబ్బందులు తలెత్తకుండా ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయనున్నట్లు ఎంపీడీఓ రఘురాం, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఫణీత్‌కృష్ణ, ఈఓపీఆర్‌డీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ రఘురాం

వైఎస్సార్‌సీపీలో చేరిక

నంద్యాల(అర్బన్): మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రదీప్‌రెడ్డి, జాకీర్‌హుసేన్, దేవనగర్‌బాషా, రఫీ, హోటల్ బాబన్న ఆధ్వర్యంలో పట్టణంలోని వీసీ కాలనీ, మూలసాగరం ప్రాంతాల నుంచి వందలాది మంది యువకులు సోమవారం ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న చేస్తున్న సంక్షేమాభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీ విజయానికి కృషి చేయాలని వారికి సూచించారు. ఈనెల 28వ తేదీన మేమంతా సిద్ధం బహిరంగ సభ ఉంటుందని పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలోకి చేరిన వారిలో నూరాన్, ఇంతియాజ్, ఇమ్రాన్, జాకీర్, నూర్, ఇర్ఫాన్, అబ్దుల్ రహిమాన్, ఖాజా, విజయ్, షమీన్, అల్లాబకాష్, ఫయాజ్, షేక్షా, టోనీ, సుభాన్, రఫీ, చిన్న, దాదా, బంటి, తేజా, రఫీ, బుజ్జి, ఖాజా ఉన్నారు.



ఎమ్మెల్యే శిల్పా రవి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన యువత

- టీడీపీ వారికే మళ్లీ మళ్లీ కండువాలు కప్పి..
- కొత్తగా చేరినట్లు ప్రచారం
- ఉనికి చాటుకునేందుకు అఖిలప్రియ ఆరాటం

నవ్వి పోదురుగాక..



గతంలో విజయవాడలో అఖిలప్రియ వెంట సంజీవ



సోమవారం ఆలమూరులో టీడీపీ కార్యకర్తలకు కండువాలు కప్పిన అఖిలప్రియ

ఆళ్లగడ్డ: ఉనికిని చాటుకునేందుకు మాజీ మంత్రి అఖిలప్రియ.. తమ పార్టీ కార్యకర్తలకే కండువాలు కప్పి పార్టీలో చేరారని ప్రచారం చేసుకుంటోంది. దీంతో వారిని చూసి జనం నవ్వుకుంటున్నారు. రుద్రవరం మండలం ఆలమూరు గ్రామానికి చెందిన సంజీవ అనే వ్యక్తిని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి కొంతకాలంగా పార్టీకి దూరంగా పెట్టారు. దీంతో చాలా కాలంగా అతను అఖిలప్రియ వర్గంలో ఉన్నాడు. గతంలో వాసు అనే వ్యక్తి (ఇతను కూడా చాలా కాలంగా టీడీపీ నాయకుల వెంటే ఉన్నప్పటికీ)ని చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేర్పించినట్లు కలరింగ్ ఇచ్చారు. ఆ సమయంలో సంజీవ వారి పక్కనే ఉన్నట్లు ఫొటోలు ఉన్నాయి. అయినా సోమవారం ఇతను మరోసారి వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలో చేరారని కండువా కప్పారు. ఇతనే గాక పక్కన ఉన్న రమణయ్య అనే వ్యక్తి కూడా రెండేళ్ల క్రితం పార్టీలో చేరాడు. అప్పుడు సోషల్ మీడియాలో కూడా ప్రచారం చేశారు. నాటి నుంచి పార్టీలోనే కొనసాగుతున్నారు.

పన్ను వసూళ్లపై కదిలిన యంత్రాంగం



కూరగాయల మార్కెట్ వద్ద దుకాణదారుడితో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

నంద్యాల(సిటీ): సాక్షి దినపత్రికలో సోమవారం ప్రచురితమైన ‘మున్సిపల్ ఉద్యోగులకు షోకాజ్ నోటీసు’ అనే వార్తతో మున్సిపల్ సిబ్బంది పన్ను వసూలుకు కదిలారు. దీంతో ఒక్కరోజే ఆస్తి పన్ను రూ.16,04,712, నీటిపన్ను, రూ.2,07,634, ఖాళీ స్థలాలపై రూ.6,374 వసూలు చేశారు. ఈ నెల ఒకటవ తేదీ నుంచి రూ.1.67 కోట్ల మేర పన్ను వసూలు చేసినట్లు కమిషనర్ నిరంజన్‌రెడ్డి చెప్పారు.

పూడిక త్వరగా తొలగించాలి

ప్రత్యేక పారిశుద్ధ్య పనుల్లో భాగంగా పట్టణంలో చేస్తున్న పూడిక తొలగింపు పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి సూచించారు. సోమవారం పట్టణంలోని బైర్మల్ వీధి, మార్కెట్ యార్డును శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. మార్కెట్ నుంచి వెలువడుతున్న వేస్ట్‌ను ఎప్పటికప్పుడు డంప్ యార్డుకు తరలించాలని చెప్పారు.